:: "శ్రీమద్రామాయణం – బా ల కా ం డ – సకలసంపత్ప్రదం" ::

:: శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన – 28.08.2021 ::

:: గానం : శ్రీ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, తి.తి.దే. ఆస్థాన విద్వాంసులు ::

**01.** పల్లవి : చాలదా బ్రహ్మమిది సంకీర్తనం మీకు । జాలెల్ల నడగించు సంకీర్తనం ॥

॥ చాలదా ॥

**02.** చరణం : సంతోషకరమైన సంకీర్తనం । సంతాప మణగించు సంకీర్తనం ।
జంతువుల రక్షించు సంకీర్తనం । సంతతము తలచుడీ సంకీర్తనం ॥

॥ చాలదా ॥

**03.** చరణం : సామజము గాచినది సంకీర్తనం । సామమున కెక్కుడీ సంకీర్తనం ।
సామీప్య మిందరికి సంకీర్తనం । సామాన్యమా విష్ణు సంకీర్తనం ॥

॥ చాలదా ॥

**04.** చరణం : జముబారి విడిపించు సంకీర్తనం । సమబుద్ధి వొడమించు సంకీర్తనం ।
జమళి సౌఖ్యములిచ్చు సంకీర్తనం । శమదమాదుల జేయు సంకీర్తనం ॥

॥ చాలదా ॥

**05.** చరణం : జలజాసనుని నోరి సంకీర్తనం । చలిగొండసుత దలచు సంకీర్తనం ।
చలువ కడు నాలుకకు సంకీర్తనం । చలపట్టి తలచుడీ సంకీర్తనం ॥

॥ చాలదా ॥

**06.** చరణం : సరవి సంపదలిచ్చు సంకీర్తనం । సరిలేని దిదియపో సంకీర్తనం ।
సరుస వేంకట విభుని సంకీర్తనం । సరుగనను దలచుడీ సంకీర్తనం ॥

॥ చాలదా ॥

\- - -